# పెద్దలకు మాత్రమే



ఎన్.భవాని

## కలకంఠి

ఆమె కాళ్ళకు పసుపు, నూనె కలిపి రాసి సున్నిపిండితో నలుగు పెడుతున్నారు ముత్తయిదువలు.

ఆమె తల్లి తలకు నూనె అంటి మర్దన చేస్తోంది. మరొకళ్ళు రెండు చేతులూ రెండువైపులా లాగి పట్టుకుని నూనె మర్దన చేస్తున్నారు.

ఆమె తన శరీరాన్ని ఆ ఆడాళ్ళకు అప్పగించేసి నిర్వేదంగా చూస్తోంది. ఆమెలో పెళ్ళికళ ఏమాత్రం తళుక్కుమనడంలేదు.

ఈ పసుపు, ఈ నూనె, ఈ చీరలు,నగలు... అన్నీ తన తండ్రి అప్పుచేసి కొన్నవే. ఆ అప్పు డబ్బుతో ఈ సంబరాలు జరుపుకుంటున్నారన్న వ్యధ ఆమెలో ఎంత వద్దనుకుంటున్నా తగ్గడంలేదు.

"అమ్మా శోభనం గదికి అన్ని పూలెందుకు కొన్నారు నాన్న" బాధగా అంది.

"అదేంటే ఆ అపశకునపు మాటలు" కంగారుగా అంది తల్లి.

"ఇదెక్కడి విడ్డూరమే! పెళ్ళంటే ఎంత ఉత్సాహంగా వుంటారు. అందులో శోభనం అంటే ఎంత ఖర్చు పెట్టాలీ ఆ కళ రావడానికి" ఒక ముత్తయిదువ మర్దన ఆపి ఆశ్చర్యపోయింది.

"మీలాంటివాళ్లు ఎక్కిస్తుంటే నాన్న ఖర్చు పెట్టక ఏం చేస్తారు? అసలు మీ అమ్మలక్కలవల్లే పెళ్ళిళ్ల ఖర్చు రెట్టింపవుతోంది" ఆమె విసుగ్గా అంది.

అందరికీ కోపం వచ్చినట్టుంది. నూనె గిన్నెలక్కడ పడేసి చేతులు తిప్పుకుంటూ వెళ్ళిపోయారు.

"రాధా నీకెంత బాధగా వుంటే మాత్రం ఇలా బయటపడిపోతారా? అయినా అప్పు చేయకుండా ఈ రోజుల్లో మనలాంటి వాళ్లు ఎక్కడ చేయగలరు పెళ్ళిళ్లు" కొంచెం కోపంగా అంది తల్లి.

"నాన్న చేసిన అప్పు సామాన్యమైందా చెప్పమ్మా? కట్నమే యాభైవేలు. మరో యాభైవేలు పెళ్ళి ఖర్చు. మొత్తం లక్ష ఎలా తీరుస్తారు?" కన్నీళ్ళతో అంది రాధ.

"సర్లే ఎట్లా జరగాలో అలా జరుగుతుంది. నువ్వెళ్ళి స్నానం చేసిరా. నేను పూలజడ వేస్తాను" ఆమె తల్లి కదిలింది అక్కడ్నించి.

రాధ విసుగ్గా లేచింది. ఆమె మనసు మండిపోతోంది పెళ్ళి కొడుకును తల్చుకుంటే.

వీడ్ని కొండానికి నాన్న జీవితాంతం మరొకరికి ఊడిగం చేయాలి. వీడు తీసుకున్న కట్నం బ్యాంకులో వేసి ఆ వడ్డీతో తనని పోషిస్తాడు కాబోలు. వాతగాని వెధవ.

వీడికి డబ్బిచ్చి, వీడికి సేవలు చేస్తూ ప్రేమిస్తూ, సుఖానిస్తూ పిల్లల్ని కంటూ, తిట్టే తిట్లు పడ్తూ, చాకిరీ చేస్తూ...

ఛీ ఛీ ఈ ఇండియా ఎప్పటికి బాగుపడ్తుందో ఏమో! పాతికేళ్లు వచ్చినా ఇష్టమైనవాడిని పెళ్ళి చేసుకునే స్వతంత్రం లేదు.

ఆమె స్నానం చేసి బయటకు వచ్చింది. తల్లి జుట్టు శుభ్రంగా తుడిచి దువ్వి సవరం పెట్టి పెద్ద జడ వేసింది.

జడకు పూలు చుట్టి మరో పెద్ద పూలజెందును పైన తురిమింది. పట్టుచీర కట్టి నగలు పెట్టి తృప్తిగా చూసుకుంది.

"అక్కా! నీకు ముఖానికి నేను మేకప్ చేస్తాను" ఆమె చెల్లి ముందుకొచ్చి ముఖానికి ముక్కలు పెట్టి గ్రాండ్‌గా మేకప్ చేసింది.

"తేలే అప్పుడే తొమ్మిదైంది. భోజనాలు చేసి గదిలోకి పంపాలి"

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.

తల్లి తొందర చేసింది.

ఆమెలో ఎటువంటి ఉత్సాహం లేదు. ఇంత హడావుడి జరుగుతున్నా నిస్సారంగా లేచింది.

భోజనాలు పూర్తవగానే ముత్తయిదువలు రెడీగా వున్నట్టు కృత్రిమంగా సరసాలాడుతూ వచ్చి ఆమెను తీసుకెళ్ళి శోభనపు గదిలోకి తోసారు. బయట గడి పెట్టేసారు.

ఆమె వేతిలోని పాలగ్లాసు కేసి ఒక్కక్షణం నిర్లక్ష్యంగా చూసింది. పరమ అసహ్యం వేసినట్లు తీసుకెళ్ళి టేబుల్ మీద పెట్టేసింది.

అతి మామూలుగా నడుముకు వెళ్ళి మంచం ఎక్కి కూర్చుని దిండు సర్దుకుని పడుకుంది.

చకితుడయ్యాడు ఆమె భర్త. ఎంతో సిగ్గు పడాల్సిన సమయంలో ఆమె అలా సిగ్గు లేకుండా ప్రవర్తించిందనిపించి

"ఏంటీ నీకేమీ సిగ్గనిపించలేదా?" ఆమెమీదకు వంగి అడిగాడు.

"సిగ్గెందుకు? యాభైవేలు పెట్టి కొన్నాక" అటు తిరిగి పడుకుంది.

షాక్ తిన్నాడు. తల తీసుకెళ్ళి పురినోట్లో పెట్టాలనిపించింది అతనికి.

"సారీ కట్నం అడిగింది మా నాన్న" నెమ్మదిగా అన్నాడు.

"ఎవరడిగితే నాకేంటి? అమ్మింది నాకేగా" విసురుగా అంది.


నుదురు కొట్టుకున్నాడు ఆ అవమానాన్ని భరించలేక.

"ఈ రాత్రికి ఇంతేనా?" ఆమెమీద చెయ్యేసాడు.

"హౌ డేర్ యూ స్కౌండ్రల్" చెయ్యి విసిరికొట్టింది అతన్నొక పురుగులా చూస్తూ.

ఆమెను చూస్తుంటే ఈ రాత్రే కాదు ఏ రాత్రీ తనకు దక్కదేమో అన్పించింది అతనికి.





ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ
మూడవ పేజీ చదువుతున్నారు.

మరీ డబ్బు తీసుకున్నంత మాత్రాన ఇంత కుక్కలా చూస్తుందా? అవును మరి! తండ్రి సంపాదన, తండ్రి కష్టం కూతుళ్లు అర్థం చేసుకున్నంతగా కొడుకులు అర్థం చేసుకోరు.

అతను కామ్‌గా పడుకుండిపోయాడు. ఏం చేయగలడు మరి? ఆమె అసహ్యానికి కారణం తను అమ్ముడుబోవడమేగా!

తెల్లవారింది.

ఆమెలేచి స్నానంచేసి రెడీ ఆయి కూర్చుని పేపర్ చదువుకుంటోంది.

కాలింగ్‌బెల్ మ్రోగింది.

"అక్కా రవి వచ్చాడే" చెల్లి అరిచింది.

ఆమె ఉలిక్కిపడింది. గుమ్మంలో రవి.

"రవి! ఒక్క నిముషం ఆగు. ఇప్పుడే వచ్చేస్తాను" ఆమె లోపలికి వెళ్ళింది. పర్స్ తీసుకుని బయటకు వచ్చింది.

"పద" ఇద్దరూ బయటకు నడిచారు.

హోటల్లో ఒకళ్ళకెదురుగా ఒకరు కూర్చున్నారు.

"రాధా నువ్వు ఇలా నాతో వెంటనే బయటకి రావడం నాకు నచ్చలేదు" ఐస్‌క్రీం ఆమె నోట్లో పెడ్తూ అన్నాడు.

"ఎందుకని" మామూలుగా అడిగింది.

"పెళ్లయ్యాక భర్తకు కట్టుబడాలి. ఆ విషయం నీకు తెలుసు" బాధగా అన్నాడు రవి.

"ఎందుకు కట్టుబడాలి" అమాయకంగా అడిగినట్టు అడిగింది.

అతనికి సమాధానం దొరకలేదు.

"అడిగిన డబ్బులిచ్చాం. వడ్డీ

ఈ పేజీతో
సెంటర్ సెన్సేషన్
కథ అయిపోతుంది.
చదవడం అయిపోగానే
(అవసరం అనుకుంటే)
దాచేసుకోండి

తోనే పోషిస్తాడు నన్ను. అలాంటప్పుడు ఎందుకు కట్టుబడాలి చెప్పు?'' నాక్కి అడిగింది.

''నాకోసం ఏం త్యాగం చేసాడని కట్టుబడాలి. నాకోసం ఎవర్ని ఎదిరించాడని కట్టుబడాలి చెప్పు''

ఆమె ఇన్ని ప్రశ్నల్లో ఒక్కదానికీ సమాధానం లేదు అతని దగ్గర. వుండదు. వుండబోదు కూడా.

''నువ్వు అంత ఇష్టంగా కొనుక్కున్న షర్టే నీ శరీరం తనకే కట్టుబడాలని కోరుకోదు.''

అదిరిపడ్డాడు రవి ఆమె మాటలకి.

ఔను! రోజుకొక షర్ట్ మారుస్తాం. ప్రతిదీ ఇష్టపడి కొనుక్కున్నదే. అలాగని ఒకే షర్టుకి శరీరం కట్టుబడలేదుకదా!

కానీ మరీ భర్తని కొనుక్కున్న షర్టుతో పోలవడం అతనికి నవ్వులేదు.

''రవీ ప్రేమించిన నిన్ను కులం పేరుతో పెళ్ళి చేసుకోవడంలేదు. ఇప్పుడు లక్షరూపాయలు వదిలించుకుని నీముందు ఎందుకు పనికిరానివాడిని నాకు కట్టబెట్టారు

ఆమె కళ్లు తుడుచుకుంది లోపల మండే అగ్నిపర్వతాన్ని తాళలేక.

''రవి ఈ హోటల్లో రూం బుక్ చెయ్యి'' ఆజ్ఞాపించినట్లుగా అంది.

''ఏం...'' నోరు తెరువబోయేంతలో ఆమే లేచి వెళ్ళి రిసెప్షన్‌లో మాట్లాడి తాళాలు తీసుకువచ్చింది

''పద'' టకటక ముందుకు అడుగులేసింది.

రవి అయోమయంగా ఆమెవెంట నడిచాడు.

అతి చనువుగా ఆమె అతని షర్ట్ బటన్స్ తొలగించింది.

ఆ తొలగించడంలో రేగే కసి కేవలం రవిక మాత్రమే తెలుసు.

ఆమె తన బట్టలు కూడా తీసి ఒక్కొక్కటి నేలమీదకు విసిరేస్తుంటే ఆమె పళ్లు కొరికే శబ్దం కేవలం రవికే విన్పిస్తోంది.

''రాధా మనం తప్పు చేస్తున్నాం'' భయంతోనూ, బాధతోనూ నలిగిపోతూ అన్నాడు రవి మంచం మీద పడుకునే.

''రవీ నాన్నను అప్పుల్లోముంచి పెళ్ళి చేసుకున్న ఆ పెద్దమనిషికి నేను కన్యగా దక్కకూడదు. అప్పుడే నేను సుఖంగా కాపురం చేయగలను'' ఆమె ఖచ్చితంగా అంది.

''నీ నిర్ణయం తప్పేమో'' ఏదో అనబోతున్న అతని నోరు మూసి

''నేను తప్పుచేసాననే ఫీలింగ్‌తో ప్రేమించగలను తప్ప మామూలు ఆడపిల్లలా దబ్బిచ్చి నోరు మూసుకు ప్రబతకడం నావల్లకాదు'' ఆమె దుప్పటిని ఇద్దరి మీదకూ లాగి అతన్ని దగ్గరకు తీసుకుంది.

మరో పది నిముషాల తరువాత ఆమెలో రేగిన కసి చల్లారింది.

లేచి రెండు మంగళసూత్రాలనూ కళ్ళకద్దుకుని విలిపిగా నవ్వింది రవికేసి చూసి.

ఇద్దరూ లేచి హోటల్ బయటకి నడిచారు.

''బాప్‌రే! ఛస్తే కట్నం తీసుకుని పెళ్ళి చేసుకోకూడదు'' ఇంటికి వెళ్తూ దారిలో అనుకున్నాడు రవి గుండెమీద చెయ్యేసుకుని.

**వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్** ★



## పరువు

భార్య విసుక్కుంటూ
''హబ్బా — పెట్టండి. ఇంకొంచెం బాగా పెడితే మీ సొమ్మేం పోయిందట?''
''నీకేం తెల్సు నా కష్టం. మిట్టమధ్యాహ్నం నన్ని

లా ఎవరైనా చూస్తే... నా సరిగ్గా పరువేం కాను?''
''అబ్బో... వాడియాలు పెడ్తేనే పోతుందేవిటి మీ పరువు?'' అంటూ ఫక్కుమంది సక్కుబాయి.

— పి.హెచ్.నరేంద్రకుమార్ (ఇంటూర్)



మిని గాయని

ప్రముఖ సంగీత దర్శకుడు, సంగీత జ్ఞాని (ఇసైజ్ఞాని) ఇళయరాజా 'మిని' అనే నూతన గాయనిని పరిచయం చేయబోతున్నారు. సంగీతంలో పోస్టు గ్రాద్యుయేషన్ చేసిన మిని ఈ చిత్రరంగంలో మాక్సీ అవ్వగలదా? మాద్దాం.

--పద్మశ్రీ

